ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

బొంరాస్‌పేట్,మే 16, ప్రభాతవార్త ఐకేపి వరికొనుగోలు కేంద్రంను వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఐకేపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రం ఆయన పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యంను కొనుగోలు చేయాలన్నారు. వర్షాకాలంలో వర్షాలు ప్రారంభం అవుతున్నందున ధాన్యంను కొలుగోలుచేసి వెంటనే వర్షానికి తడవకుండా లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపించాలన్నారు. జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి డిఎస్‌వో డిఎం సుగుణబాయి డిప్యూటీ తహసీల్దార్ కావాలి రవి మం డల సిసిలు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణం

శివపార్వతుల కళ్యాణం దృశ్యం

షాబాద్, మే 16, ప్రభాతవార్త : శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని చిన్నసోలిపేట్ గ్రామంలో శివాలయం ప్రాంగణంలో భజభజింత్రిల మధ్య, వేదపండితులు శవపార్వతుల వారి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంపీటీసీ లతమహిపాల్‌రెడ్డి, మాజీసర్పంచ్ రమ్యకృష్ణ రాంచంద్రారెడ్డి దంపతులు తీసుకువచి, తలంబ్రాలు స్వామివారికి పోయించారు. శివనామస్మరణతో దేవాలయం మార్మోగింది. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

పరిగి బస్‌డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి , బిఆర్‌ఎస్ నాయకులు

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

పరిగి,మే 16, ప్రభాతవార్త పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే రైతులందరికీ రూ.500 బొనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తుం దని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. గురువార పరిగి బస్‌డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం చాలా దారుణంగా ఉందన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని ప్రభుత్వానికి తెలిసినా కూడా వారికి 500 బోనస్ వర్తించదని చెప్పడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ ఎంపిపి అరవింద్‌రావు పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ డైరెక్టర్ హన్మంతరెడ్డి కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

డెంగ్యూను అరికట్టడం మనందరి బాధ్యత

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్

డెంగ్యూ వ్యాధి నివారణ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్,జోనల్ మలేరియా అధికారి డా.రామ్ కుమార్ ఆధ్వర్యంలో డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం జరుపుకుంటామని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగిందని 2023 నాటికి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిర్మూలించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడం వలన గ్రామాలు,పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగుపడడం వలన డెంగ్యూ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు.ఐనప్పటికి డెంగ్యూ వ్యాధిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓలు డా.జీవరాజ్,డా.రవీంద్ర యాదవ్, డాక్టర్ సాయిబాబా,సిబ్బంది,ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

జిల్లా ఆరోగ్య వైద్యాధికారి బీవీరావు

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు.సిబ్బంది

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మే 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యపరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి బీవీరావు అన్నారు. గురువారం ఉదయం 11 గంటల నుండి మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీని ప్రారంభించి ఎండివో కార్యాలయం వరకు వెళ్లి అక్కడ డెంగ్యూ నివారణ గురించి దాని అరికట్టడం గురించి ఆరోగ్య కార్యకర్తలకు జిల్లా ఆరోగ్య వైదాధ్యికారి బీవీ రావు సందేశాత్మక స్ఫూర్తిదాయకమైనటువంటి శిక్షణ ఇచ్చారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త ఒక క్రమ శిక్షణ కలిగిన ఆరోగ్య సైనికులు వల్లే పనిచేస్తూ డెండ్యూ వ్యాధి నివారణలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యపరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అందర్ని ఆ విధంగా సహాయతపరచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ దామోదర్, డిఐఓ డాక్టర్ స్వర్ణకుమారి, మలేరియా ఆఫీసర్ రాకేష్, వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

ఎన్ఎఫ్‌సీనగర్‌లో నిర్మాణంపై కమిషనర్‌కు ఫిర్యాదు

ఘట్‌కేసర్, మే 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్నారని మాజీ ఉపసర్పంచ్ చల్లా శోభారాణి, కాంగ్రెస్‌పార్టీ 2వ వార్డు అధ్యక్షులు నార్ల మల్లేశ్‌యాదవ్‌లు గురువారం ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్ఎఫ్‌సీకాలనీ 13 సీ2లోని 28/2 నంబర్ కల్గిన స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఎన్ఎఫ్‌సీ సొసైటీలోని హెచ్ఎండిఏ లేఔట్‌లోని 28 నంబర్‌కు బైనంబర్ వేసి అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని శోభారాణి, మల్లేశ్‌యాదవ్‌లు కమీషనర్, చైరపర్సన్‌లకు విజ్ఞప్తి చేశారు.

రైతులను పట్టించుకోని రేవంత్ సర్కార్

ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ : మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, మే 16 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను పట్టించుకోవడం లేదని, ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చడం లేదని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం గేట్ వద్ద బీఆర్‌ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నిర్వహించిన ధర్నాలో ఆమె పాల్గొన్నారు. ధర్నాకు ముందు అమరుడు సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ధర్నాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500లు బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం దగా చేయడమేనని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలా ప్రకటిస్తదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓట్ల డబ్బాలో ఓట్లు పడంగానే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని ఆమె ఎద్దేవా చేశారు. ఇదే సన్నవడ్లకు మాత్రమే అనేమాట ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కుతుక్కు చేసేవాళ్లని ఆమె ధ్వజమెత్తారు. ఇప్పటికి ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారని అన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతుభరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని ఆమె తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు రైతుల పక్షాన నిలబడి కొట్లాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఇప్పటికి కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోసపుచ్చుకుంటున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మన్ మంచేపాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహా, కౌన్సిలర్లు సుమన్, సప్పిడి లావణ్య రాజు, సీనియర్ నాయకులు దీప్లాల్ చౌహాన్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ, చంద్రయ్య, కాకి కుమార్, సురసాని సురేందర్ రెడ్డి,మనోహార్, దేవ్లా నాయక్, మంత్రి రాజేష్, బండారి లింగం, సీతారాం నాయక్, పి. అంజనేయులుగౌడ్, జంగయ్య, దుడ్డు యాదవ్, సంజీవ, నవీన్, అంబయ్య యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో రైతు నిరసన కార్యక్రమం

శామీర్‌పేట, మే 16, ప్రభాతవార్త రైతుల పక్షాణ ఉంటూ బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతుల శ్రేయస్సు కోసం పోరాటాలు చేస్తామని, మోస పూరిత వాగ్దానా లతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు తమ పోరాటాలు కొనసాగుతాయని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి స్పష్టం చేశారు. రైతులు పండించిన వరి ధాన్యంకు (వడ్లకు) రూ.500రూపాయలు బోనస్ చెల్లించాలని, రూ. 15వేల రైతు భరోసా ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం శామీర్‌పేటలో రైతు సేవా సహకార సంఘం వద్ద ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కెసిఆర్ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గ స్థాయిలో రైతు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగ నినాదాలు చేశారు. రైతులను ఆదుకోవాలని, బోనస్ ఇవ్వాలని, 2లక్షల రైతు రుణ మాఫీ చేయాలని, తడిసిన వడ్లను కూడ కొనుగోలు చేయాలని బిఆర్‌ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగ ఉండేవారని, సకాలంలో పంటలకు పంటలకు నీరు, విద్యుత్, రైతుబంధు, గిట్టుబాటు మద్దతు ధర, ఎరువులు అన్ని కూడ సకాలంలో అందేవని అన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టింది కరువు తెచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మాజీ సిఎం కెసిఆర్ రైతులకు అండగ ఉండటానికి భరోసా కల్పించటానికి బిఆర్‌ఎస్ నిరసన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగ నిర్వహిస్తుందన్నారు. రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడ రైతులతో పెట్టుకుందని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, కేంద్రం రైతులను పట్టించుకోలేదని చేసింది ఏమి లేదని ఆయన గుర్తు చేశారు. గ్యారంటీలపై సిఎం రేవంత్‌రెడ్డి ఓట్లు తింటున్నారని, అన్నింటికి ఎపుడు అమలు చేసేది ఓట్లు తినాలని, స్పష్టత ఇవ్వాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. పదేళ్లుగా తెలంగాణలో సస్యశ్యామలంగా చెరువుల్లో నీరు ఉండి పంటలు పండేవని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రైతులు ఆగం ఆగం అవుతున్నారని, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ హామీలు అన్ని అమలు చేసే వరకు బిఆర్‌ఎస్ పోరాటాలు చేస్తుందని, రైతులకు అండగ ఉంటామని ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎంఎస్ వైస్‌చైర్మర్, స్థానిక సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం. అనితలాలయ్య, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్య యాదవ్, పలువురు డైరక్టర్లు వి.భూమిరెడ్డి, ఎల్. నర్సింలు, బిక్షపతి, మరికొందరు, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శిలు పి.సతీష్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి టి.జగదీశ్వర్‌గౌడ్, మున్సిపల్ నాయకులు పి.వీరారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు వి.సునీత, భాస్కర్ యాదవ్, అశోక్‌గౌడ్, కావ్య, కొండల్, శేఖర్, రవీందర్‌రెడ్డి, మండల యూత్ నాయకులు వంగ వెంకటరెడ్డి, బి.నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచులు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్.మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, పలువురు పార్టీ ఎంపిటిసిలు పి.నాగరాజు, పలువురు నాయకులు సత్యనారాయణ, శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతు నిరసనలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, ఎంపిపి, జడ్పీటిసి, మున్సిపల్ చైర్మన్, పలువురు బిఆర్‌ఎస్ నాయకులు

వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

వరి ధాన్యం కొనుగోలు, ఇళ్ల కూల్చివేతలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 16, ప్రభాతవార్త జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. చౌదరిగూడలో నాలాపై కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై, ఎదులాబాద్‌లో వరిధాన్యం కొనుగోలుపై, చీర్యాలలో ఇళ్ల కూల్చివేతలపై జడ్పీ సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. గురువారం మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పలు అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రశ్నించారు. ఘట్‌కేసర్ మండలంలోని చౌదరిగూడలో నాలాపై కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జరిగినా, మండలంలో అవినీతి,అక్రమాలు జరిగినా కలెక్టర్‌కు, డిపిఓకు పలు సార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిపిఓను ప్రశ్నించి నిలదీశారు. దీనికి డిపిఓ వెంకయ్య స్పందిస్తూ నాలాపై కబ్జాలు, అక్రమనిర్మాణాలపై నోటీసులు ఇచ్చామని, కేసులు కూడ నమోదు కానున్నట్లు తెలిపారు. చెరువుల్లోనూ గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని అన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి స్పందించి వెంటనే ఘట్‌కేసర్ మండలాన్ని సందర్శించి నాలా కబ్జా విషయంపై, అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు. ఎదులాబాద్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సకాలంలో కొనుగోలు జరగటం లేదని, కుప్పలు ఉండి వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారని, వరి ధాన్యం తడిసిపోయే పరిస్థితితులు ఉన్నాయని,సరిపోను కాంటలు కూడ లేవని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అన్నారు. తడిసిన వడ్లలను కొనుగోలు చేస్తున్నారా లేదా అని, రైస్‌మిల్లర్లతో మాట్లాడాలని జిల్లా మేనేజర్ దృష్టికి డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెచ్చారు. ఇంత వరకు రాలేదని వాటిని తీసుకుంటామని ఆయన అన్నారు. రైతులకు రైతు భరోసా ఎంత మందికి పడినట్లు తెలుపాలని డిఏఓ మేరిరేఖను డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ప్రశ్నించగా రైతు భరోసా ప్రతి ఒక్క రైతుకు పడినట్లు రైతుల ఖాతాలో సుమారు 35వేల మందికి సుమారు 33 కోట్ల రూపాయలు వరకు జమ అయినట్లు ఆమె తెలిపారు. ఉపాధి పనులకు ఎన్ఆర్ఇజిఎస్ సమావేశాలకు ప్రజాప్రతినిధులుగ పిలవాలని శామీర్‌పేట జడ్పీటిసి ఎం.అనితలాలయ్య డిఆర్‌డిఓ సాంబశివరావును అడుగగా కోడ్ ఉన్నందున పిలవలేదని, ఇక ముందు పిలుస్తామన్నారు. కూలీలకు రోజుకు 270నుంచి 300రూపాయల వరకు పెంచటం జరిగిందన్నారు. ఆసరా ఫింఛన్లు 2వేల రూపాయలు ఇస్తున్నారని 4వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్పినా ఇవ్వటం లేదని శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు డిఆర్‌డిఓను ప్రశ్నించగ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అన్నారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ అందివ్వటానికి మహిళా సంఘాలకు (కుట్టుమిషన్స్ సెంటర్స్ కు) ఇవ్వటం జరిగిందని డిఆర్‌డిఓ సాంబశివరావు అన్నారు. గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు కనీసం వారానికి ఒక సారి కూడ గ్రామాలకు రావటం లేదని తగు చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోక అభివృద్ధి పనులు, సమస్యలు పరిష్కారం కావటం లేదని ప్రజాప్రతినిధులు అన్నారు. చీర్యాలలో అక్రమ నిర్మాణాల పేరుతో సుమరు 200ఇళ్ల వరకు కూల్చివేశారని, పేదలు ఆర్థికంగ నష్టపోయారని,ఎంత వరకు సబబు అని ఇంటి నెంబర్లు ఇచ్చి రెగ్యులర్ చేయాలని జడ్పీ వైస్‌చైర్మన్ బి.వెంకటేశ డిపిఓ దృష్టికి తెచ్చారు. ముందుగా వెంఛర్ చేసిన వారిపై, నిర్మాణాలకు ప్రోత్సహించిన వారిపై కేసులు చేయాలని, ఇళ్లు నిర్మించుకున్నాక ఇళ్లను కూల్చి పేదలను ఆర్థికంగ ఇబ్బందులకు గురిచేశారని, ముందుగా నిర్మాణ సమయంలో అధికారులు ఏమి చేశారని జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి డిపిఓను ప్రశ్నించారు. దీనికి జడ్పీచైర్మన్ ఎం,శరత్ చంద్రారెడ్డి స్పందించి వెంటనే పేదలకు న్యాయం చేయటానికి గ్రామాన్ని సందర్శించి పేదల నుంచి ధరఖాస్తులు తీసుకుని పరిష్కరించాలని డిపిఓకు సూచించారు. చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు 230 యూనిట్లకు అనుమతి ఇచ్చినట్లు ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద 373యూనిట్లకు అనుమతి ఇచ్చామని జిల్లా పరిశ్రమల అధికారి తెలిపారు. పలు అంశాలపై జడ్పీలో ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. ఈ సందర్భంగ జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఉంటూ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందటానికి కృషి చేయాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పీ సిఇఓ దిలీప్‌కుమార్, వైస్‌చైర్మన్ బి.వెంకటేశ, జడ్పీటిసిలు ఎస్. హరివర్ధన్‌రెడ్డి, ఎం.అనితలాలయ్య, ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, వి.హరికుమురళీగౌడ్, రజితమల్లారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యులు జహీర్, మరి కొందరు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,పాల్గొన్న జడ్పీసిఇఓ దిలీప్‌కుమార్ , పాల్గొన్న జడ్పీ,మండల ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,తదితరులు

స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి శశాంక

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.శశాంక, తదితరులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మే 16 ప్రభాతవార్త : గురువారం చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలోని బంగారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో పోల్డ్ ఈవీంఎలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను వెబ్ క్యాస్టింగ్ స్క్రీనింగ్ ద్వారా కలెక్టర్ శశాంక పరిశీలించారు. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్ ముగిసిన అనంతరం మహేశ్వరం,రాజేంద్రనగర్, చేవెళ్ల, శేరలింగంపల్లి, పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటింగ్ యంత్రాలను బండారి శ్రీనివాస్ కళాశాలలో భద్రపర్చగా ఆవరణలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.శశాంక ఒక్కో స్ట్రాంగ్ రూమ్ వెబ్ క్యాస్టింగ్ స్క్రీనింగ్ ద్వారా వాటికి వేసిన సీళ్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, వాటి పరిసరాలలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను గమనించారు. నిరంతరం నిఘా కోసం అమర్చిన క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల పనితీరు, వాటి ద్వారా కొనసాగుతున్న పర్యవేక్షణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రిటర్నింగ్ అధికారి వెంట చేవెళ్ల ఆర్డీవో, ఎఆర్‌ఓ సాయిరామ్, కందుకూర్ ఆర్డీవో,మహేశ్వరం ఎఆర్‌ఓ సూరజ్ కుమార్, సంబంధిత అధికారులున్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

గ్రామానికి వన్నెతెచ్చిన చారిత్రాత్మక బురుజు

ఈదులపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లనాటి బురుజును ఆందంగా అలంకరించిన దృశ్యం

నందిగామ,మే 16, ప్రభాతవార్త నందిగామ మండలం ఈదులపల్లి గ్రామనడి మధ్యలో ఉన్న ఏళ్ల నాటి చారిత్రాత్మక కోట బురుజు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. నిజాం నవాబుల కాలంలో కట్టిన ఏళ్లనాటి కోట బురుజు శిథిలావస్థకు చేరుకుంది. కోట బురుజులో కోటమైసమ్మ కొలువై ఉండడంతో ఆ చారిత్రాత్మక బురుజుకు పెద్ద పేరుంది. ఆ ప్రదేశంలో బురుజు పక్కనే ముస్లింల మజీదు ఉండడం విశేషం. ఒకపక్క కోట మైసమ్మకు బోనాలు సమర్పించడం మొక్కులు తీర్చుకోవడం మరో పక్క ముస్లిం సోదరులు మజీద్‌కి వెళ్లి ప్రార్థన చేయడం అలవాటుగా మారింది. మంత సామరస్యానికి ప్రతీకగా పేరొందిన ఈ ప్రదేశంలో ఏ పంచాయతీ మాట్లాడిన సమస్య పరిష్కారం కావడం అందరికీ మంచి జరగడం శుభపరిణామంగా భావిస్తారు. ఇత పవిత్రత ఉన్న ఈ ఏళ్లనాటి కోటమైసమ్మతల్లి ఉన్న బురుజును తాజా మాజీ సర్పంచ్ పిస్వామి అప్పట్లో శిథిలా వస్థలో ఉన్న బురుజుకు మరమ్మతులు చేయించి అలం కార ప్రాయంగా ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దడం ఈ ఊరికి వచ్చే ప్రతి ఒక్కరూ సర్పంచి సేవలను కొనియాడడం విశేషం.

ఆరుగాలం కష్టం.. నీటిపాలు

భారీ వర్షానికి ధాన్యం నీటిపాలు

వర్షం నీటిలో మునిగిన ధాన్యం కుప్పలు

ధారూర్ మే 16 ప్రభాతవార్త వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు రైతన్నలకు ఆందోళనకు గురిచేస్తుంది. గత మూడు రోజులుగా ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణంతో రైతులు నిరాశ చెందుతున్నారు. గురువా రం మధ్యాహ్నం కురిసిన వర్ష

అమెరికాలో రోడ్డు ప్రమాదంలో జహీరాబాద్ వాసి మృతి

జహీరాబాద్, మే 16, ప్రభాతవార్త:
అమెరికాలోని చార్లెట్ ప్రాంతంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జహీరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన విద్యుత్ శాఖలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన వెంకట రమణ మధుర దంపతుల కుమారుడు అబ్బరాజు పృథ్విరాజ్ 8 ఏండ్ల క్రితం ఉద్యోగ రీత్య అమెరికాకు వెళ్లాడు. బుధవారం రాత్రికి జరిగిన రోడ్డు ప్రమాదంలో అబ్బరాజు పృథ్విరాజ్ కానరాని లోకాలకు చేరిపోయాడు. అబ్బరాజు మృతదేహం శనివారం, ఆదివారాల్లో భారత దేశానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని మృతుడి బంధువులు తెలిపారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్ దేశ్‌పాండేకు స్వయాన మేనల్లుడు, ఇదిలా ఉండగా మృతుడికి ఇటీవలే శ్రీప్రియతో వివాహం జరిగింది.

వందశాతం చెత్తను సేకరించాలి
-డిప్యూటి కమిషనర్

అత్తాపూర్ మే16,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పరిధిలో 100శాతం చెత్తను సేకరించే జిహెచ్ఎంసి సిబ్బంది పని చేయాలని పలువురు అధికారులు సూచించారు. గురువా రం కాటేదాన్‌లోని అమ్ముగార్డెన్‌లో ఎస్ఎటి డ్రైవర్లు,ఎస్ఎఫ్ఎ, ఆర్‌పి,సిఓఎస్, ఎస్ఎస్,డిపిఓ,ఎస్‌డబ్ల్యుఎంలతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా డిప్యూటి కమిషనర్ రవి కుమార్ మాట్లాడుతూ....రాజేంద్రనగర్ పరిధి లోని వాణిజ్య ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి 100శాతం చెత్తను సేకరించాలని అన్నారు.చెత్త వేసిన వారికి జరిమానాలు విధించాలని వారికి తడి,పొడి చెత్తపై అవగాహన కల్పించాలన్నారు.ఎవరైన బహిరంగ ప్రదేశా లల్లో చెత్త వేస్తే జరిమానా విధించాలన్నారు.సిబ్బంది అందరూ కలిసికట్టుగా స్వచ్ఛ రాజేంద్రనగర్‌కు సహక రించాలని సూచించారు.చెత్త సేకరణలో నిర్లక్ష్య వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హె చ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది.పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో రంగనాయకసాగర్‌లో పడి యువతి మృతి

చిన్నకోడూరు, మే 16, ప్రభాతవార్త :
మండల పరిధిలోని చంద్లాపూర్ రంగనాయకసాగర్‌లో యువతి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణంలోని శంకర్‌నగర్‌కు చెందిన ఇరుగదిండ్ల అశ్విని(22) రంగనాయకసాగర్‌లో పడి అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ క్రమంలో అమె కనిపించడం లేదని రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులు సిద్దిపేట టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ క్రమంలో యువతి రంగనాయకసాగర్‌లో మృతి చెందినట్లు గుర్తించారు. యువకుడితో ప్రేమలో ఉన్నట్లు ఈనెల 13న ఇంట్లో ఎవరికి చెప్పకుండ వెళ్లిపోయినట్లు బాధితులు తెలిపారు. యువకుడే అమ్మాయిని తీసుకెళ్లి చంపేశాడని ఆరోపిస్తూ బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ టూ టౌన్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

కెపాసిటీ అనుగుణంగా సిఎంఆర్ డెలివరీ చేయాలి

రైస్ మిల్లర్ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

- సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
-మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం లేకుండా చూడాలి
-జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
వానాకాలం 20203-24లో సిఎ ంఆర్ పెండింగ్ ఉన్న రైస్ మిల్లర్లు అందరూ ప్రతి రోజు తమ మిల్లింగ్ కెపాసిటీ అనుగుణంగా సిఎంఆర్ డెలివరీ చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువా రం వానాకాలం 2020-24 సిఎంఆర్ డెలివరీలు, యాసంగి సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్ళపై రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ ఒక్క మిల్లరూ సిఎంఆర్ డెలివరీలో జా ప్యం చేయరాదని సిఎంఆర్ డెలివరీలు వేగవంతం చేయాలన్నారు. అధిక సిఎం ఆర్ పెండింగ్ ఉన్న మిల్లుల నుంచి వేగంగా డెలివరీ చేసే మిల్లర్లకు తమ స్వంత ఖర్చులతో ధాన్యం ట్రాన్స్‌ఫర్ చేసి సిఎంఆర్ సకాలంలో పూర్తి చేసేలా పౌర సరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని అదేశించారు. యాసంగి 2023-24 వరి ధాన్యం సేకరణ ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా నిర్వహించాలని..రైతు ఏ దశలోనూ ఇబ్బందులకు గురికుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పా ట్లు చేసుకోవాలన్నారు. మిల్లర్లు ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎస్ఓ తనుజ, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ రహిత సమాజ స్థాపనే ధ్యేయం

డెంగ్యూ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

-అవగాహనతోనే వ్యాధులు అంతం
-సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
-సిద్దిపేట డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నంగునూర్, మే 16, ప్రభాతవార్త:
డెంగ్యూ రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా వైద్యాఆరోగ్యశాఖ పని చేస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని రాజగోపాలాపేట ప్రాథ మిక అరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన సమావ శంలో అయన పాల్గొని మాట్లాడారు. కిటకజానిత వ్యాధులపై ప్రజలకు అవగా హన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవగాహనతోనే వ్యా ధులు రాకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రణాళిక బద్ధంగా వైద్య సేవలు అందించా లన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బంది ఎప్పటికప్పుడు విజిట్ చేయాలన్నా రు. దోమల వచ్చే వ్యాధులను ప్రజలకు వివరిస్తూ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ దోమలు కేవలం మంచి నీటి నిల్వలో వృద్ధి చెందుతున్న విషయం చెప్పాలన్నారు. ఇంటిలో నీటి నిల్వలు లేకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కీటక జనిత సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డెంగ్యూ అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయారాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రజిని, డాక్టర్ శ్రీకాంత్, పిహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్ నాయక్,గట్ల మల్యాల వైద్యాధికారి డాక్టర్ అం జిరెడ్డి డిఎంహెచ్ఓ సీసీ డానియల్, డమో నవిన్ రాజ్‌కుమార్, గాలి రమేష్, స్వామి, కొండయ్య, పైలేరియా, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్

నర్సాపూర్‌లో ఎసిబి అధికారులకు చిక్కిన నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్

నర్సాపూర్ మే, 16. ప్రభాతవార్త :
షాప్ రెన్యువల్ చేయడాని కోసం ఓ వ్యక్తి నుంచి 30 వేల లంచం తీసుకుంటుం డగా వ్యవసాయాధికారి రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబికి పట్టు బడిన సంఘటన నర్సా పూర్ పట్టణంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసకుంది.ఈ సంఘటన వివరా ల్లోకి వెళితే.....నిజామాబాద్ జిల్లా బోదన్ మండలానికి చెందిన వంగ నరేశ్ కుట్రే డ్ లైసెన్స్ జారీ తో పాటు శివశక్తి ఆగ్రో ఎజెన్సీస్ నర్సాపూర్ పేరుతో పార్వర్ చేయడానికి గాను నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ కు ధరఖా స్తు చేసుకున్నాడు.ఇందుకోసం మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ 30 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సరేనని చెప్పిన నరేశ్ ఏసిబి అధికారులనూ ఆశ్రయించాడు.ఈ మేరకు ఏసిబి అధికారులు వల పన్ని రెక్కి నిర్వహించి గురువా రం నర్సాపూర్ పట్టణంలోఅనిల్‌కుమార్ సదరు నరేశ్ నుంచి లంచం తీసుకుం టుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ప్రస్తుతం అనిల్‌కుమార్ హైద్రాబాద్ యాంటీ కరప్షన్ బ్యూరో అధికారుల అదుపులో ఉన్నాడు

అయ్యో పాపం పసివాడు...
-ట్రాక్టర్ చక్రాల కింద పడి బాలుడు మృతి

చిన్నారి ప్రశాంత్ మృతదేహం వద్ద రోధిస్తున్న తల్లిదండ్రులు

కొల్చారం, మే16 ప్రభాతవార్త:
అయ్యో పాపం పసివాడు అప్పుడే నూరేళ్లు నిండాయా.. అంటూ తల్లిదండ్రుల రోధనలు ప్రతి ఒక్కరికీ కంట తడి పెట్టించాయి. గురువారం కొల్చారం మండలం అప్పాజిపల్లి గ్రామంలో ట్రాక్టర్ చక్రాల క్రింద పడి ప్రశాంత్ అనే 2 సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. పోతంశెట్టిపల్లి వడ్డెర కాలనీకి చెందిన శివలక్ష్మీ, రమేష్ దంపతుల కుమారుడు ప్రశాంత్. చిన్నారి ప్రశాంత్‌ను వెంట పెట్టుకొని తల్లిదండ్రులు అప్పాజిపల్లి గ్రామానికి వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చారు. అంతలోనే ఏమరపా టులోనే ప్రక్క నుంచి వెళ్తున్న ట్రాక్టర్ చక్రాల క్రింద పడి బాలుడు ప్రశాంత్ అక్కడి కక్కడే మృతి చెందాడు. కొల్చారం ఎస్ఐ వహమ్మద్ గౌస్ ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పిడుగుపాటుకు మూగజీవాల మృతి

పిడుగుపాటుకు మృతి చెందిన మూగజీవాలు

పాపన్నపేట, మే 16, ప్రభాతవార్త:
పిడుగుపాటుకు మూగజీవాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అరేపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. అరేపల్లి గ్రామానికి చెందిన మస్కరి హన్మంతు వ్యవసాయంతో పాటు మూగజీవాలను సాకుతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం మూగజీవాలకు మేత కోసం తన వద్ద ఉన్న జీవాలను తోలుకుని వ్యవసాయ క్షేత్రం వైపుకు వెళ్లగా మేకలు మేత మేస్తూ ఉన్న తరుణంలో మూగజీవాలపై పిడుగుపడటంఓ అవి అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాయి. మూగజీవాల మృతితో 1 లక్ష రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు మస్కరి హన్మంతు కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు మస్కరి హన్మంతు వినతి చేశాడు.

రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్ పట్టణంలో..
హుస్నాబాద్,మే16,ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఇచ్చి న హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే వారిని అడుగడుగునా అడు కుంటామని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ హెచ్చ రించారు.గురువారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి దొడ్డు వడ్లకు వెంటనే రూ 500ల బోనస్ ఇవ్వాలని నిర సన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు,ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.పంటలు ఎంపి పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా దగా చేస్తోందని,రైతులు పండిం చే ధాన్యం క్వింటాలుకు రూ 500ల బోనస్ అందిస్తామని నమ్మబలికి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సబబు కాదన్నారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం దొడ్డు వడ్లకు సైతం బోనస్ ప్రకటించకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్,మండల అధ్యక్షులు గంగం మధన్‌మోహన్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,కౌన్సిలర్లు బొజ్జ హరీ ష్,పెరుక భాగ్యరెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న,పార్టీ సీనియర్ నాయకులు అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

అందోళన చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

సిద్దిపేట జిల్లా కేంద్రంలో
సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: రైతు ప్రభుత్వం అని చెప్పుకునే సిఎం రేవంత్ రెడ్డి రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, రాధాకృష్ణ శర్మలు అన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబే ద్కర్ సర్కిల్ వద్ద రైతుల సమస్యలు పరిష్కరించడంతో పాటు అన్ని రకాల వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని, తడిసిన ధాన్యా న్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ అందోళన చేపట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం కలిగించి నా..ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించిన రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సన్న వడ్లకే రూ.500 బోనస్ చెల్లిస్తామని మాట్లాడడం సరికాదని అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అరు గ్యా రెంటీలను అమలు చేయాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ అధ్వర్యంలో రైతుల పక్షన అందోళనలు చేస్తామన్నారు. అన్ని రకాల వరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించే వరకు రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ ఎస్ నాయకులు కూర మాణిక్యరెడ్డి, ఒగ్గు బాలకృష్ణయాదవ్, ఎడ్ల సోమిరెడ్డి, దుర్గం పర్శరాములు, కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్, అంజనేయులు, కీసర పాపయ్య, అల్లం ఎల్లం, ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నచ్చచెబుతున్న పోలీసులు

రామాయంపేట మండలంలో...
రామాయంపేట, మే 16, ప్రభాతవార్త : రామాయంపేట మండలం డి. ప్రగతి ధర్మారంలో గురువారం నాడు పెద్ద ఎత్తున అన్నదాతలు రోడ్డుపై బైఠాయించా రు. రాస్తారోకో చేశారు. రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు వర్షాలు, మరోవైపు లారీల కొరతతో ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన తమ తలరాత మారడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా ధాన్యం కొనుగోలు నిలిపివేయడంతో ఎక్కడి కక్కడ ధాన్యం పేరుకుపోయి వర్షాలతో ధాన్యం తడుస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు రామాయంపేట-గజ్వేల్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. వరి కోతలు పూర్తయి నెలరోజులు గడుస్తున్న ధాన్యం కొనుగోలు మాత్రం జరపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల మేర రాస్తారోకో చేయడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నెల రోజులుగా తాము కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నామని ధాన్యం కొనుగోలు నత్త నడకన సాగడంతో వర్షాలకు తడిసిపోయి తాము ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యం కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలం చేరుకొని రైతులకు నచ్చచెప్పారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్ర మంలో రైతులు కట్ట మహేష్, కట్ట భాస్కర్, ముసుగులు శ్రీకాంత్‌రెడ్డి, ఏసు. పి.సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భారీ వర్షానికి తడిసిముద్దయిన దాన్యం

వర్షానికి తడసిపోయిన ధాన్యం దృశ్యం

అల్లాదుర్గం, మే 16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండలంలోని ముప్పారం, కాగతంపల్లి, రెడ్డిపల్లి, రాంపూర్, గడి పెద్దాపూర్, ముస్లాపూర్ తదితర గ్రామాల్లో గురువారం కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం తడిసిముద్దయింది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించిన వరి ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు కుదేలయ్యారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడటంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వరి ధాన్యం తడిసిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. గత 15 రోజులుగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించినా కొనుగోలు చేయకుండా తేమ శాతం తక్కువగా ఉందని కుంటి సాకులు చెబుతూ కొనుగోలును తిరస్కరించడంతో కేంద్రం వద్దనే ఆరబెట్టుకున్నామని, అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులు ఇబ్బందులకు, నష్టాలకు లోనుకుండా కేంద్రానికి వచ్చిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, వర్షానికి తడిసిన వరి ధాన్యం సైతం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

చిన్నశంకరంపేట మండలంలో..
చిన్నశంకరంపేట,మే16,ప్రభాతవార్త: రెండు మూడు రోజులుగా కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈదురుగాలులు, ఉరుము లు,మెరుపులతో మండలంలో వర్షం పడగా కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యం పూర్తిగా తడిసిసోయాయి. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రెండు మూడు రోజుల్లో అమ్మకం పూర్తవుతుందని అన్నధాతలు ఆశించగా ఆకాల వర్షం వారికి తీవ్ర ఆవేదన మిగిల్చింది. ఈదురు గాలుల కు చందాపూర్‌లోని వ్యవసాయ పోలం వద్ద చెట్టు విద్యుత్తు తీగలపై వాలింది. వర్షం కారణంగా గ్రామాలలో విద్యుత్తుకు అంతరాయం ఏర్ప డింది. ఆకాల వర్షం కారణంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకో వాలని రైతులు కోరుతున్నారు.

అంబాజీపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

బియ్యం డెలివరీ వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మర ఆడిస్తున్న బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం, మే16 ప్రభాతవార్త: బియ్యం డెలివరీ, రబీ 2022-23 సీజన్‌కి సం బంధించి టెండర్ అయిన ధాన్యం అప్పగింతలు త్వరగా చేయాలని రైస్‌మిల్లుల యజమానులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తేల్చి చెప్పారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని సత్య సాయి రైస్ మిల్, శ్రీధర్ ఇండ స్ట్రీస్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు బియ్యం డెలివరీ వేగవంతం చేసి త్వరగా వానాకాలం ధాన్యం, బియ్యం అప్పగించాలని, టెండర్ పూర్తయిన యా సంగి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, బియ్యం డెలివరీలో జిల్లాలను ముందు వరుసలో నిలపాలని, రోజు వారి బి య్యం పంపిణీపై సమీక్ష చేసి రోజు వారి నివేదికలు అందజేయాలని అధికారు లకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, జిల్లా మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై కార్పోరేషన్ సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్ మండలం రెడ్డిపల్లిలోని వెంకటేశ్వర రైస్‌మిల్ ను అకస్మికంగా తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

నర్సాపూర్ మండలంలో..
నర్సాపూర్ మే, 16. ప్రభాతవార్త : జిల్లాలోని మిల్లర్లందరు బియ్యం డెలివరి, రబీ 2022..23 సీజన్ కు సంబందించిన టెండర్ అయిన దాన్యం అప్పగిం తలు త్వరగా డెలివరీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ రైస్‌మిల్ యజ యానులకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ని వెంకటేశ్వర రైస్‌మిల్ ను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లందరు బియ్యం డెలివరీ వేగవంతం చేయాలని అన్నారు.వానా కాలం ధాన్యం బియ్యం ను కూడ అప్పగించాలని అన్నారు. టెండర్ పూర్తయిన యాసంగి రబీ 2022...23 దాన్యంవెనువెంటను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బియ్యం డెలివరీలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని ఆయన అన్నారు. రోజువారి బియ్యం పంపిణీ పై సమీక్షా చేసి రోజువారి నివేదికలను అధికారులకు అందజే యాలని సూచించారు. ఈ సమయంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ వెంట జిల్లా పౌరసరాఫరాల శాఖ అధికారులు, జిల్లా మేనేజర్ హరికృష్ణ,సివిల్‌సప్లై కార్పోరే షన్ సిబ్బంది తదితరులున్నారు.

బట్టలు ఆరేస్తుండగా కరెంట్ షాక్ తగిలి ఇద్దరు అక్కడికక్కడే మృతి
-ఉసిరికపల్లి గ్రామంలో విషాదచాయలు

నర్సాపూర్,(శివ్వంపేట) మే, 16. ప్రభాతవార్త :
బట్టలు ఆనేస్తుండగా కరెంట్ షాక్ తగిలి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరిక పల్లి గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఈమేరకు ఈ సంఘట న వివరాలు గ్రామస్తుల బాధితుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... ఉసిరికపల్లి గ్రామానికి చెందిన నీరుడి మాణెమ్మ(45) గురువారం ఇంటి ముందు ఉన్న దండెం మీద ఉతికిన బట్టలను ఆరేస్తున్న క్రమంలో అప్పటికే ఆ దండెం కు కరెంటు సరపరా ఉంది. కాగా బుదవారం రాత్రి వచ్చిన గాలి దుమారానికి కరెంటె సర్వీస్ వైరు తెగిపోయి దండెం పై పడి ఉంది. ఇది గమనించని నీరుడి మాణెమ్మ ఉతికిన బట్టలు ఆరేస్తున్న క్రమంలో బలంగా కరెంట్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతిచెందిందని తెలిపారు. కరెంటు షాక్ తగిలి కింద పడి పోయినందున అంతలోనే ఆమె మరిది కొడుకు బానుప్రసాద్(19) కరెంటు షాక్ తగిలి కింద పడిపోయిన మాణెమ్మను రక్షించడానికి వెళ్లి అతను కూడ కరెంటె షాక్ గురై బానుప్రసాద్ సైతం అక్కకడిక్కడే మృతి చెందాడని తెలిపారు..వీరిని కాపాడటానికి వెళ్లిన మృతురాలి కూతురు శ్రీలత కు కూడ కరెంటు షాక్ కు గురై గాయాలయ్యాయని తెలిపారు..ఈ మేరకు గాయాలైన శ్రీలత ను చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కరెంటె షాక్ తో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదచాయలు అలు ముకున్నాయి

మృతుడి కుటుంబాలకు ప్రభాకర్‌రెడ్డి ఆర్థిక సాయం

తలకొండపల్లి,మే 16, ప్రభాతవార్త తలకొండపల్లి మండల కేంద్రంలో మంగలి కృష్ణయ్య మరియు కటికే రామచంద్రయ్య మృతి చెందిన విషయం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి ఇరువురి మృతుల కుటుంబాలకు 6000 వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ రవీందర్ యాదవ్ తాలూకా అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ అజీమ్ గ్రామ అధ్యక్షుడు రమేష్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఆరిఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్‌మోహన్‌రెడ్డి నుకం శేఖర్ కుమ్మరి నరసింహ జూలపల్లి శ్రీను సురేష్ కటికే వెంకటేష్ శేఖర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సంపులో పడి వ్యక్తి మృతి

తలకొండపల్లి,మే 16, ప్రభాతవార్త తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామంలో గురువార ఉదయం నీటిసంపులో పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ నుంచి భవాని (45), అనే వ్యక్తి చంద్రధన గ్రామానికి గత రెండు రోజుల క్రితం వచ్చి బ్రహ్మోత్సవాల్లో చురకుగా పాల్గొన్నారు. గురువారం తెల్లవారుజామున బావి దగ్గరంలో ఉన్న సంపులో స్నానానికి వెళ్లి అందులో జారిపడి మృతి చెందాడు. ఇతనికి భార్య కూతురు ఉన్నారు. ఇతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మద్యం మత్తులో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య

పరిగి,మే 16, ప్రభాతవార్త మద్యం మత్తులో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పరిగి పోలీస్‌సేషన్ పరిధిలోని నస్కల్ గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నస్కల్ గ్రామానికి చెందిన ముస్తఫా(38) మద్యానికి బానిస అయ్యాడు. మద్యం మత్తులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి మొహమ్మద్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కళాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తాం

ఎఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ

వీధినాటక కళాకారులకు ఆర్థిక సాయం అందజేస్తున్న రాజేశ్వరమ్మ

కుల్కచర్ల,మే 16, ప్రభాతవార్త మరుగున పడిపోతున్న వీధినాటక కళాకారులకు తగినంత ప్రోత్సాహం అందిస్తామని ఎఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ అన్నారు. గురువారం వికారాబాద్ జల్లా కుల్కచర్ల మండల పరిధిలోని జైపూర్ గ్రామంలో 24 తేదీ నుంచి ప్రారంభమయ్యే నల్లపోచమ్మ వీధి నాటకంలో కళాకారులకు ప్రోత్సాహకరంగా ఆమె ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కలియుగంలో ఆనాడు దేవతల యొక్క చరిత్రను ప్రజలకు వివరిస్తూ నాటక రూపంలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవిజయ్ శివ అర్జున్ నరసయ్య చంద్ర య్య అంజయ్య మైసయ్య రామ నర్సింలు కృష్ణయ్య యాదయ్య నరసింహులు కృష్ణయ్య సాయన్న నరసింహ వినయ్ వెంకటయ్య రా ములు నరసయ్య రాములు ప్రకాష్ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

యాచారం మే16,ప్రభాతవార్త : ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తిని నిర్లక్ష్యంతో అతివేగంగా లారీ వచ్చి ఢీకోట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మద్యాహ్నం చోటు చేసుకుంది.సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నల్గొండ జిల్లా మరిగూడ మండలం కదబక్షిపల్లి గ్రామానికి చెందిన సిరపంగి అంతయ్య (55) కందుకూరు వెళ్లి తిరుగు ప్రయాణంలో మాల్ చౌరస్తాలో నల్గొండ మరిగూడ వెళ్లే దారిలో అతీవేగంగా ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకోట్టడంతో తీవ్ర గాయాలపాలై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు.ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

మేడ్చల్, మే 16. ప్రభాతవార్త ః స్నేహితురాలి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ గ్రామంలో నివాసముం టున్న నూకయ్య కూతురు పావని (20) డబిల్‌పూర్ గ్రామంలోని ఇన్ఫోటెక్ కంపనీలో పని చేస్తున్నది. ఈ నెల 13 వ తేదీన తన స్నేహితురాలి పుట్టిన రోజు వేడుకలకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె కోసం వెతికినా ఆచూకి లభిం చకపోవడంతో గురువారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఆమె తల్లి జయమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్, మే 16. ప్రభాతవార్త ః రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని చెక్‌పోస్టు మీదుగా అయోధ్య చౌరస్తాకు వెళ్లే రోడ్డులో డీసీఎం వ్యాన్, ట్రాలీ ఆటోలు గురువారం డీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ట్రాలీ ఆటో డ్రైవర్ ఉప్పల నాగరాజు (40) ఆటోలోనె ఇరుక్కుపోయాడు. స్థానికులు అతనిని అతికష్టం మీద బయ టకు తీసిన కాసేపటికే ప్రాణాలు వదిలాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి తనవంతు కృషి : ఆర్బీఓఎల్ సీఈఓ

తాండూరు, మే 16, ప్రభాతవార్త : విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తాండూరు ప్రాంతంలో ఇంటర్, పదో తరగతి ఫలితాల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు గురువారం ఆర్బీఓఎల్ సంస్థ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, ఎండి సరళారెడ్డి హాజరయ్యారు. అదేవిదంగా వ్యాపారవేత్తలు కల్వ రాధాకృష్ణ, కల్వ అశోక్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు రవీందర్‌రెడ్డి, పర్యాద రామకృష్ణ, మోహన్ కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలలు, కళా శాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వారి కోసం ప్రీమియం మ్యాట్రిమోనీ సేవ తెలుగు సంగం

వైవాహిక ఆనందం కోసం ప్రత్యేక కమ్యూనిటీలను ఏకతాటిపైకి తీసురావడానికి రూపొందించిన ఒక ప్రత్యేక వివాహ వేదిక తెలుగు సంగం. మ్యాట్రిమోని విభాగాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి ఇది పూర్తిగా సిద్ధమైంది. ఈ సరికొత్త సేల సభ్యులకు అధిక నాణ్యత సురక్షితమైన విజయవంతమైన మ్యాట్రిమోనీ అనుభవాన్ని అందిస్తోంది. ఇది తెలుగు తల్లిదండ్రులకు అర్హత కలిగిన సింగిల్స్‌కు ఖచ్చితంగా నచ్చుతుంది.

మొయినాబాద్ ఘనంగా డెంగ్యూవ్యాధి నివారణ దినోత్సవం

మొయినాబాద్,మే 16 ప్రభాతవార్త : జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీ బీవీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఉదయం 11 గంటలకు మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎండివో కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త ఒక క్రమశిక్షణ కలిగిన ఆరోగ్య సైనికులు వల్లే పని చేస్తూ డెంగ్యూ వ్యాధి నివారణలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య వంతంగా తీర్చి దిద్దడానికి అందరి సహాయసహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ పివో మలేరియా డాక్టర్ రాకేష్ పీఎస్ మొయినాబాద్ వైద్యాధికారి వాణి పిహెచ్సీ వైద్యాధికారి రఘుబాబు ఆలూరు పిఎసి వైద్యాధికారి వరలక్ష్మి చందనపల్లి పీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు మరియు ఆర్బిఎస్కే వైద్యులు ఎమ్మెల్సీ వైద్యులు ఆయు ష్‌వైద్యులు డివిజన్లోని ఆందరూ సూపర్‌వైజర్లు సిహెచ్ వలు పిఎచ్ఎంలు ఆశాలు మలేరియా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీ బీవీరావు, పాల్గొన్న వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు సిహెచ్‌వోలు పిఎచ్ఎంలు ఆశాలు

డెంగ్యూవ్యాధి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆశాలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

నిరుపేదలకు అండ ఆమనగల్లు లయన్స్ క్లబ్

మిల్స్ అండ్ విల్స్ మల్టిపుల్ కో ఆర్డినేటర్ ఎస్. రాధాకృష్ణ



మండల కేంద్రంలో రాగి అంబలి అందిస్తున్న మాజీ గవర్నర్ రాధాకృష్ణ

కడ్తాల్, మే 16 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో గత రెండు నెలలుగా కొనసాగుతున్న రాగి అంబలి, అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ఎస్. రాధాకృష్ణ సందర్శించారు. రాగి అంబలి కేంద్రాన్ని అద్భుతమైన రీతిలో నడిపిస్తున్న కడ్తాల లయన్ సభ్యులకు మల్టిపుల్ కో ఆర్డినేటర్ జి. చెన్నకిషన్‌రెడ్డికి ఎస్. రాధాకృష్ణ అభినందనలు తెలిపారు. మల్టిపుల్‌లోని డిస్ట్రిక్ట్ 320ఏ లోని లయన్స క్లబ్ ఆమనగల్లు అంబలి కేంద్రం విజయవంతంగా నడుస్తుందని మల్టిపుల్ మిల్స్ అండ్ విల్స్ కో ఆర్డినేటర్ ఎస్. రాధాకృష్ణ అన్నారు. రాగి అంబలి ఆరోగ్యానికి మంచి విటమిన్ అని వేసవికాలంలో బాటసారులకు బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులకు దప్పిక తీర్చడంలో లయన్స్ క్లబ్ ఆమనగల్లు చేస్తున్న గొప్ప సేవ అని కొనియాడారు. ప్రతిరోజు 400ల మందికి అంబలిని పంపిణీ చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో లయన్స్ చేపడుతున్న లయన్ సేవలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వేణుపంతులు, చేగూరి వెంకటేష్, మహేష్, బిచ్చనాయక్, లక్ష్మయ్య, పిప్పళ్ల వెంకటేష్, రాజేందర్, పిఆర్ఓ పాష తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందజేసిన ఎంపిటిసి జ్యోతి అరవింద్

పెళ్లి కానుక అందజేస్తున్న ఎంపిటిసి

యాచారం మే16,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని మంథన్ గౌరెల్లి గ్రామానికి చెందిన పఠాన్ అబేధ,పాషా దంపతుల కూతురు ఉమేరా బేగం వివాహం శుక్రవారం జరుగనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి యాదయ్య ఆధ్వర్యంలో ఎంపిటిసి జ్యోతి అరుణ్ నాయక్ క్వింటాళ్లు బియ్యం,పట్టు వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ...మంతన్ గౌరెల్లి గ్రామంలో నిరుపేదల అభ్యున్నతికి ఎల్లప్పుడు అందిస్తారని పేర్కొన్నారు.పేదలకు సహాయం అందించడంలో ఎంతో సంతృప్తి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పఠాన్ అఖిల్ ఖాన్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు రాధికా రవి ,పెరుమాండ్ల యాదయ్య, మాజీ వార్డు నెంబర్ తారసింగ్,అబ్బా నాగోని సోమయ్య,పూజ రమేష్,శ్రీకాంత్,జంగయ్య,శివ, యాదయ్య, గోపాల్, బిచ్చ నాయక్,రాజు యాదవ్,వంశీ ,రాజు,శివ,యువరాజ్, శ్రీకాంత్, భాస్కర్, అరుణ్, చిన్నగో,కిరణ్ బబ్లు,తిరుపతమ్మ,కనకమ్మా రాజు,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వద్దు : డిఆర్‌డిఓ

యాచారం మండలంలో మొక్కలు పరిశీలిస్తున్న అధికారులు

యాచారం మే16,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న నర్సరీలలో పెరుగుతున్న ప్రతి మొక్క సంరక్షించాలని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని క్షేత్రస్థాయి సిబ్బందిని డిఆర్‌డిఓ శ్రీలత హెచ్చరించారు.గురువారం ఏపిడి సక్రియ,ఎంపిడివో నరేందర్‌రెడ్డితో కలిసి మండలంలోని చింతపట్ల,యాచారం ,మంతన్ గౌరెల్లి, గ్రామాల శివారులలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించారు.ఏయే మొక్కలు పెంచుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎండలకు మొ క్కలు ఎండిపోకుండా ప్రతి రోజు నీరు పెట్టాలని ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకన్నారు. గ్రామ సెక్రటరీలు మండల కార్యలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే లక్ష్యం

కీసర,మే16,ప్రభాతవార్తః పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని కీసర మాజీ ఎంపిటిసి బెలిదె రమేష్ గుప్తా అన్నారు.గురువారం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పోచమ్మ గుడి వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు పోల్‌ని తొలగించి తన సొంత డబ్బులతో కొత్త హైమాక్స్ లైట్ల పోల్‌ని వేయడానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ముందు ముందు పేదలకు తన శక్తి మేరకు సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో హైమాక్స్ లైట్లను వేయడానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వెంకట్ రెడ్డి

క్రీడలతో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

భాజపా జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి.

చేవెళ్ల, మే 16 ప్రభాతవార్త : క్రీడలతో మానసికోల్లాసం,శారీరక దృఢత్వం పెంపొందుతుందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి అన్నారు. చన్‌వెల్లి నిజాముద్దిన్,వినయ్ కుమార్ స్మారక డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ చారి,వెంకట్ రెడ్డి, రాజేందర్‌గౌడ్,ప్రభాకర్ రెడ్డి, భూపతిరెడ్డి,తిరుపతిరెడ్డి,జైపాల్ రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం విజయవంతం

కొడంగల్,మే 16ప్రభాతవార్త కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరం విజయవంతంమైంది.గురువారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్,చైర్మన్,జిలా అంధత్వ నివారణ సంస్థ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి కొడంగల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 80 మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు.కంటివైద్యులు హరినాథ్‌నెత్రా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కంటి సమస్యలతో బాధపడుతు ఐఓఎల్ శస్త్ర చికిత్సల నిమిత్తం 30 మందిని మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలి ఉచితంగా అపరేషన్‌లు నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ నూతన అద్యక్షులు మురారి వశిష్ట తెలిపారు.కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి లయన్స్‌క్లబ్ సభ్యులు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు లోకూర్తి జయతీర్థాచారీ,కట్కం శివకుమార్‌గుప్త,దాసప్పయాదవ్,కేవీ. రాజేందర్,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే ఆర్టీసీ బస్టాండ్ చిత్తడే

చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారిన కొడంగల్ బస్టాండ్ ప్రాంగణం

కొడంగల్,మే 16ప్రభాతవార్త కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్ చిన్నపాటి వర్షానికే చిత్తడి చిత్తడిగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.పేరుకే పెద్ద బస్టాండ్‌గా పేరున్నా కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్ కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిత్యం వందలాది ప్రయాణికులతో కిటకిటలాడే బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.గురువారం కొడంగల్‌లో కురిసిన చిరుజల్లులకే ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం బురదమయంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.కొడంగల్ బస్టాండ్ నుంచి ఆర్టీసీకి ఆదాయం బాగానే వస్తున్నా అధికారులు కనీస సౌకర్యాలు కల్పించక పోవడం విడ్డూరం.ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అనుమానా స్పదస్థితిలో యువతికి గాయాలు

-గుర్తుతెలియని ఫ్రెండ్ యాసిడ్ పోసినట్లు అనుమానం

-నగరంలోని అసుపత్రిలో చికిత్స పోందుతున్న యువతి

-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మోకిల పోలీసులు

చేవెళ్ల మే 16, ప్రభాతవార్త అనుమాన స్పద స్థితిలో లేఖ అనే యువతికి తీవ్ర గ్రాయాలైన సంఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐసిఎఫ్ఎఐ యూనివర్సిటిలో జరిగింది.గుర్తుతెలియని ఫ్రెండ్ ఎవరైన యాసిడ్‌ను పోసినట్లు అనుమానం వ్యక్తం చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రెగింది. మోకిల పోలీసుల కథనం ప్రకారం యూనివర్సిటిలో బిబిఎ ఫైనల్ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని లేఖ్య బుదవారం సాయంత్రం హాస్టల్‌లోని నాలుగో అంతస్తులోని గదిలోని స్నానం చేసేందుకు బాత్‌రూంకి వెల్లింది. గదిలో బకెట్‌లో ఎవరో యాసిడ్‌ను ముందే కలుపడంతో గమనించకుండా యువతి లేఖ్య వంటి మీద పోసుకోవడంతో తీవ్రంగా గాయాలకు గురైంది. వేడి నీరు లేక యాసిడ్ ఒంటిపై పడటంతో యువతికి బాడికి మొత్తం గాయాలు కావడంతో హుట హుటిన స్నేహితులు అసుపత్రికి తరలించారు.నార్సింగ్ ఎసిపి రమణగౌడ్, సిఐ వీరబాబులు కేసు నమాదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పిఆర్‌సి చైర్మన్ శివశంకర్‌ను కలిసిన టీచర్స్ మాజీ ఎమ్మెల్సీ

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 16, ప్రభాతవార్త

రాష్ట్ర పిఆర్‌సి చైర్మన్ శివశంకర్‌ను పిఆర్‌టియు తెలంగాణ పక్షాణ పిఆర్‌సిలో అమలు చేయాల్సిన పలు విషయాలపై ఓ నివేధికను శాసనమండలి టీచర్స్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అందజేశారు. ఆయనతో పాటు రాష్ట్ర అధ్యక్షులు ఎం.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్. బిక్షంగౌడ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామరెడ్డి, మల్కాజ్‌గిరి మండల అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రావు, శామీర్‌పేట మండల అధ్యక్షులు ఎం.వెంకటేశం, పలువురు ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొనటం జరిగిందన్నారు. వివిధ రకాల ఉపాధ్యాయుల వేతనాలను,స్కేల్స్‌ను పిఆర్‌సిలో చేర్చటానికి పిఆర్‌టియు తెలంగాణ తరపున నివేధికను అందించినట్లు తెలిపారు.

పిఆర్‌సి చైర్మన్ శివశంకర్‌ను పిఆర్‌టియు తెలంగాణ పక్షాణ కలిసిన టీచర్స్ మాజీ ఎమ్మెల్సీ కె.జనార్దన్‌రెడ్డి,పాల్గొన్న ఉపాధ్యాయ నాయకులు

దోమలను తరిమేద్దాం.. డెంగ్యూని నివారిద్దాం

డాక్టర్ ప్రశాంతి వాజీవుద్దీన్ మాధురి సిహెచ్ఓ చంద్రప్రకాష్

కుల్కచర్ల,మే 16, ప్రభాతవార్త దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ వ్యాధిని నివారించాలని డాక్టర్ ప్రశాంతి వాజీవుద్దీన్ మాధురి సిహెచ్ఓ చంద్రప్రకాష్ అన్నారు. గురువారం వికారాబాద్ జల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వర్షాకాలం రాబోతున్న నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుల్కచర్ల సబ్బంది అయిన ఆశ కార్యకర్తలు ఎన్ఎంలకు హెల్త్ అసిస్టెంట్స్‌కు సూపర్‌వైజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే హాస్పిటల్ నుంచి గేట్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లమీ ద గుంతలు పడి ఉండడం వల్ల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఒక వేళ ఉంటే పంచాయతీ సెక్రటరీకి రాతపూర్వకంగా సంబంధిత ఎన్ ఎంలకు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పిహెచ్ఎన్ స్వరూపరాణి రత్నలత సూపర్‌వైజర్స్ యాదయ్య విజయలక్ష్మి వెంకటయ్య రత్నమ్మ వెంకటమ్మ జ్యోతి శ్రీలత మంగమ్మ భారతమ్మ జంగమ్మ సుజాత గౌరి శ్రీనివాస్ సిరాజ్ రఫీ రాజు 40 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన ఏపిఓ

జిల్లెడు చౌదరిగూడ, మే 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల ఉపాధి హామీ నర్సరీలను ఏపిఓ ప్రవల్లిక గురువారం పరిశీలించారు. మండలంలోని జిల్లెడు, చౌదరిగూడ నర్సరీలలో మొక్కల ఎదుగుదల గురించి వసేవకులను ఆడిగి తెలుసుకున్నారు. మొక్కలకు ప్రతి రోజు ఉదయం సాయంత్రం నిరు పట్టాలన్నారు. మొక్కల మద్య కలుపు వస్తే వెంటనే తొలగించాలని పెర్కొన్నారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు సిద్దంగా ఉంచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ ఉమావతి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డుపై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

మండల పరిషత్ కార్యలయంలో ఫిర్యాదు చేస్తున్న సుల్తాన్‌పూర్ గ్రామస్తులు

బంట్వారం, మే16, (ప్రభాతవార్త): ప్రభుత్వ సీసీ రోడ్డుపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతు ఎంపీడీవో కు గురువారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో స్థానిక మహిపాల్ అనే వ్యక్తి సీసీ రోడ్డుపై ప్రహారి గోడన ం నిర్మిస్తున్నారు. అయితే ఈ వియమై గ్రామస్తులు వద్దని చెప్పిన వినకుండ కట్టడం కొనసాగిస్తున్నారు. ఈ సదరి రోడ్డు గ్రామస్తులకు రాకపోకలకు ఎంతగానో అనుకూలంగ, అవసరంగా ఉంది. ప్రహారి నిర్మించడంతో రాకపోక

మగ్గం వర్క్ నేర్చుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలి

-ఏపిఎమ్ శ్రీనివాస్

హుస్నాబాద్,మే16,ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ పథకంలో 2018-19 సంవత్సరం నుండి 2022-23వ సంవత్సరాలలో 100 పని దినాలు పూర్తయిన మహిళలకు హుస్నాబాద్‌లో ఉన్నతి మగ్గం వర్క్ ఆధ్వర్యంలో మగ్గం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఏపిఎమ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ ఈనెల 20వ తేదీన ప్రారంభమౌతుందని,ఆసక్తి గల మహిళలు 18వ తేదీన ఉదయం 11గంటల వరకు హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సభ్యురాలి ఆధార్ కార్డు,జాబ్‌కార్డు,మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు,విద్యార్హత సర్టిఫికెట్లు,తెల్లరేషన్ కార్డు,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలన్నారు.పూర్తి వివరాల కోసం 9963669941 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్,మే16,ప్రభాతవార్త : మండలంలోని పందిల్ల గ్రామంలో మహాలింగేశ్వర ఆలయ నిర్మాణం కొరకు వింజపల్లి గ్రామానికి చెందిన చిట్యాల రాజవ్వ కనుకయ్యలు వారి కూతురు బోయినపల్లి పద్మ చేతుల మీదుగా రూ 10వేల 1వంద 16 రూపాయలను గురువారం ఆలయ కమిటి సభ్యులు,ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందజేశారు.ఆలయ నిర్మాణం కోసం తమ వంతు సహకారం అందించిన వారి కుటుంబ సభ్యులను రమేష్ అభినందించారు.ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూర్, మే 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పాలమాకులలో నుండు రేణుక అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ ఆర్థిక సాయంతో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్‌గౌడ్ మృతురాలి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దండవేణి రాజేందర్, ప్రధాన కార్యదర్శి వర్దోలు ఐలయ్య, బీసీ సెల్ అధ్యక్షులు వర్దోల్ సాగర్, నాయకులు గుండెల్లి పర్శరాములు,నరేష్, రియాజ్, కీర్తి, పోచయ్య, బోగి శ్రీను, గీకురు రాజు, వరదలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన గీత కార్మికుడిని ఆదుకోవాలి

-కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి అరుణ్‌గౌడ్

చేర్యాల,మే 16,ప్రభాతవార్త

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బొందుగుల చంద్రశేఖర్ ఆదివారం సాయంత్రం గ్రామ పరిధిలో వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో మోకు జారి కిందపడటంతో అతని వెన్నుపూస,కుడి చేతు విరిగి శరీరం మొత్తం తీవ్ర గాయాలయ్యాయి.నిరుపేద కుటుంబానికి చెందిన తనని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి అరుణ్‌గౌడ్ కోరారు.

ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన చక్రధర్‌గౌడ్

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న చక్రధర్‌గౌడ్

సిద్దిపేట రూరల్, మే 16, ప్రభాతవార్త :

హైదరాబాద్ గాంధీ భవన్‌లో గురువారం తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళిపై చర్చించినట్లు తెలిసింది.

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా సంపత్

నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం

బెజ్జంకి, మే 16, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన బండి సంపత్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌లు గురువారం తెలిపారు. ఈ మేరకు బండి సంపత్‌కు నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి సంపత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ మండల కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్‌లతో పాటు మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రావుల నరసయ్య, బండి వేణు, టౌన్ అధ్యక్షులు బండిపెల్లి రాజు, చెట్టి రాజు, పులి సంతోష్, జెల్లా ప్రభాకర్, బైర సంతోష్, సూర ం తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

-ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వేదశ్రీ

డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, మే16 ప్రభాతవార్త:

డెంగ్యూ ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పెద్దశంకరంపేట ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వేదశ్రీ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యాదయ్య, రమణ, ఆరోగ్య పర్యవేక్షకులు సాయిలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ హైమద్ అలీ

కొల్చారం, మే16 ప్రభాతవార్త: కొల్చారం మండలంలో నేడు (శుక్రవారం) ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొల్చారం మండల విద్యుత్ శాఖ ఏఈ హైమద్ అలీ, కొల్చారం లైన్‌మెన్ సురేష్‌లు తెలిపారు. కౌడిపల్లిలోని 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కొల్చారం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరం ఉంటుందని ఏఈ హైమద్ అలీ, లైన్‌మెన్ సురేష్‌లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

-రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

-ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ మే, 16. ప్రభాతవార్త :

కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నట్టేట ముంచి మరోసారి మోసం చేసిందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు.గురువారం నర్సాపూర్‌లో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీతారెడ్డి అధ్వర్యంలోబిఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్యే సునీతారెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ రోడ్డు మీదుగా అంబెద్కర్ చౌరస్తా వరకు చేరుకుంది, ఈ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించి మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడి నిలిచిపోయాయి,.. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు ఏఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుబంధు సక్రమంగా అమలు చేయకుండా ఎవ్వరికి రాలేదని అన్నారు.ధాన్యం కొనుగోలు చేయలేక పోగా రైతులు ధాన్యంను రోడ్లపైనే ఉంచుకొని పడిగాపులు కాస్తున్నారన్నారు.ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడ్డంలేదని,అదనంగా రైతులకు 500 బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని ఆమె ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్,బిఆర్ఎస్ నాయకులు సింగాయిపల్లి గోపి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ శేఖర్, శివ్వంపేట రమణగౌడ్, కౌడిపల్లి సారారామాగౌడ్, శివ్వంపేట ఎంపిపి హరికృష్ణ, జడ్‌పిటీసి బాబ్యానాయక్, నాయకులు పంబళ్ల బిక్షపతి,శశిధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా రాస్తా రోకో కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

గజ్వేల్ మండలంలో..

గజ్వేల్, మే 16 (ప్రభాతవార్త): మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు గజ్వేల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నేతలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తునధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తూ రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ప్రతి క్వింటాలు వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మాట మార్చిందన్నారు. ంతకు ముందు మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, గోపాల్‌రెడ్డి, గంగిశెట్టి రవీందర్, అరుణ భూపాల్‌రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, మద్ది రాజిరెడ్డి, శ్రీనివాస్, నియోజకవర్గ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన నల్లపోచమ్మ 7వారాల జాతర ఉత్సవాలు

-పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

మనూర్, మే 16, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండలోని బోరంచ గ్రామంలో కొలుకుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ ఏడు వారాల జాతర ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ ఇఒ మోహన్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. జాతర ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంత ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో నిఘా నిర్వహించినట్లు ఎస్ఐ మూడు అంబ్రెయ్య తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు పూజారులు శ్రీకాంతస్వామి, సిద్దు స్వామి, నాగస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపిగా నీలం మధు గెలుపొందాలని కాణిపాక శ్రీ వర సిద్ధ వినాయకుడికి ప్రత్యేక పూజలు

కౌడిపల్లి, మే16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో మెదక్ ఎంపిగా ముదిరాజ్ ముద్దు బిడ్డ నీలం మధు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలుపొందాలని జిల్లా యూత్ నాయకులు చంద్రం కృష్ణాగౌడు కావ్య దంపతులు ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత కల్గిన కానిపాకం శ్రీ వర సిద్ధ వినాయక ఆలయంలో ప్రతే ్య క పూజలు జరిపించినట్లు గురు వారం నాడు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. కుటుంబ సమేతంగా ఆరుణాచలం ఆలయం లో మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లిన తాను భక్తులు కొరిన కోరికలను తీర్చుతూ నిత్యం భక్తుల నిరాజనలతో వెలుగుతున్న శ్రీ వర సిద్ధ వినాయక ఆలయంలో నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎంపిగా గెలుపు సాధించాలని పూజలు జరిపించానని తెలిపారు. మెదక్ ఎంపి స్థానంకు ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం అందరికి తెలిసిన విషయమే అయ్యినందున ఈ సారి మెదక్ ఎంపిగా బిసి ముద్దు బిడ్డకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి నీలం మధు ముదిరాజ్‌ను నిలబెట్టినందున తప్పకుండా గెలిచి తీరుతారని ధీమ వ్యక్తం చేశారు. దీనికి తోడు భగవంతుని కృప కూడా ఉండాలనే సంకల్పంతో తాను కానిపాక శ్రీ వరసిద్ధి వినాయకుడి ఆలయంలో ప్రతే ్య క పూజలు జరిపించి, ఆలయం ఎదుట కల గుండ వద్ద పూజారులతో పూజలు నిర్వ హించి గుండంలో నీళ్లు వదిలినట్లు ఆయన తెలిపారు. మెదక్ ఎంపిగా నీలం మధు ముది రాజ్ గెలిస్తే ఆదిష్టానం తనకు కేంద్రం మంత్రి వర్గ విస్తీర్ణంలో చోటు కల్పించాలని ఆ భగ వంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి క్రైస్తవ జాతర ఉత్సవాలు

-అందంగా ముస్తాబైన మెథడిస్ట్ చర్చి

జహీరాబాద్, మే 16, ప్రభాతవార్త: పట్టణంలోని అల్లిపూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి 94వ క్రైస్తవ ఉజ్జీవ సభల జాతర ఉత్సవాలు ఈ నెల 17వ తారీఖున ప్రారంభం కానున్నట్లు జాతర ఉత్సవ కమిటి బాధ్యులు తెలిపారు. 19వ తారీఖు వరకు జరిగే జాతర ఉత్సవాలను పురస్కరించుకుని తొలి రోజైన 17వ తారీఖున జెండాల ఊరేగింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల క్రైస్తవులు ఊరేగింపులో పాల్గొనేందుకు పట్టణానికి చేరుకుంటారన్నారు. 18న దైవ ధాన్యం, మధ్యాహ్నం ఉచిత వైద్య శిబిరం, సాయంత్రం 4 గంటలకు ఆటల పోటీలు, రాత్రి 7 గంటలకు ఆరాధన, రాత్రి 8.30 గంటలకు భజన పోటీలు, బుర్రకథ, రాత్రి 11.30 గంటలకు ఏసు క్రీస్తు జీవిత చరిత్రకు సంబంధించి చలన చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 19న దైవ ఆరాధసందేశం, రోగుల ఆరోగ్యం కొరకు ప్రత్యేక ప్రార్థనలు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, హెన్‌ఆర్సీ ప్రెసిడెంట్ డానియల్, కార్యదర్శి దయానంద్, హెచ్‌ఆర్సీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు సూచించారు.

నేటి నుంచి రేవణ సిద్ధప్ప జయంతి మహోత్సవం

ఝరాసంగం, మే 16, ప్రభాతవార్త: మండలంలోని ఈదులపల్లి గ్రామంలో కొలువున్న శ్రీశ్రీశ్రీ జగద్గురు రేవణ సిద్ధేశ్వర స్వామి-చండికాంభ మాత సమేత జయంతి మహోత్సవాలను ఈ నెల 17, 18వ తారీఖులలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. 17న ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ, 6.30 గంటలకు గ్రామంలోని శ్రీ సిద్ధేశ్వర మఠం నుంచి స్వామి వారి పాదుకలను మంగళవాయిద్యాలతో, భజనలు, భక్తి గీతాలను ఆలపిస్తూ మందిరం వరకు ఊరేగింపుగా తీసుకుపోతామన్నారు. ఉదయం 8 గంటలకు గురువులచే ధ్వజారోహణం, శిఖర పూజ, ఉదయం 9 గంటలకు 11 మంది దంపతులచే శ్రీ రేవణ సిద్ధేశ్వరస్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ఉదయం 11 గంటలకు 11 మంది దంపతులచే రుద్రస్వాహాకార హోమము, యజ్ఞం, మహామంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణి, మధ్యాహ్నం 3 గంటలకు ముత్తయిదువులచే శ్రీ రేవణ సిద్ధేశ్వర స్వామి వారికి డోలారోహణం, సాయంత్రం 5 గంటలకు శ్రీ వీరసోమేశ్వర చండికాంభ సమేత పార్వతి పరమేశ్వరు కళ్యాణం, రాత్రి 8 గంటలకు 2500 జ్యోతులతో అఖండ దీపారాధన, రాత్రి 9 గంటలకు మమాత్ములచే ప్రవచనాలు, రాత్రి 10 గంటలకు సంగీత్ దర్బార్ నిర్వహిస్తామన్నారు. 18వ తారీఖున ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకం, లలిత సహస్రనామ పారాయణము, హారుతలు భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణి కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

కింది, మే 16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామీణ ఉపాధి హామి పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. డిఆర్‌డిఓ అదనపు పిడి బాలరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు దుర్మరణం

**రామాయంపేట, మే 16, ప్రభాతవార్త ఃఃః